జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
శుక్రవారం | 20 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 6



## విద్యుత్ ఉత్పత్తి చేయడంలో సోలార్ శక్తి కీలకం

- ఆత్మకూరులో సోలార్ ప్యానల్ ప్రారంభం
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**ఆత్మకూరు, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** విద్యుత్ ఉత్పత్తి చేయడంలో సోలార్ శక్తి కీలకమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మోడల్ సోలార్ విలేజ్ ప్రోగ్రాం కింద ఎంపికైన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం ఆత్మకూరులో లబ్ధిదారు ఇంటి పైన ఏర్పాటుచేసిన సోలార్ ప్యానల్ ల ద్వారా సౌర విద్యుత్ ఉత్పాదక యూనిట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,

మిగతా 2 లో...







# బెల్టు షాపులపై...
# మద్యం మాఫియా రైడింగ్ లు

2 లో..

- ప్రమాదంతో బట్టబయలైన సిండికేట్ దందా!
- ఇంత జరుగుతున్న చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో మద్యం వ్యాపారం మాఫియా స్థాయికి చేరిందా అనే అనుమానాలు బలపడుతున్నాయి. మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి తమ పరిధిలోని బెల్టు షాపుల నిర్వాహకులపై ఆధిపత్యం చెలాయిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బెల్టు షాపుల యజమానులు తప్పనిసరిగా తమ వద్ద నుంచే మద్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే బెదిరింపులు, హెచ్చరికలు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

• పర్వతగిరి, ప్రజాజ్యోతి



## వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో వ్యవసాయ యాంత్రీకరణ, భూసార పరీక్షలు, జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్, రైతు నేస్తం, డిజిటల్ వ్యవసాయ మిషన్, కేంద్ర ప్రభుత్వ పథకాలకు రైతుల నమోదు, సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్, పిఎం కిసాన్, ఎరువుల విక్రయాలపై యాప్ పై అవగహన, రైతు బీమా తదితర వ్యవసాయ అంశాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2 లో...

## జిల్లాలో 8 పాఠశాలలు పీఎం శ్రీకి ఎంపిక




### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 8 పాఠశాలలు పి ఎం శ్రీ పథకంలో ఎంపికైనట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలల ద్వారా విద్యా ప్రమాణాలను మరింతగా అభివృద్ధి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పీఎం శ్రీ పథకంలో ఎంపిక చేసి ఆధునిక సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు విద్యార్థులకు సైన్స్ మరియు రీసెర్చ్ రంగాల్లో శిక్షణ,

మిగతా 2 లో...

## ఏజెన్సీలో ముమ్మరంగా
# పోలీసుల కుంబింగ్

- ♦ దామోదర్ కోసం అడవులను జల్లడ పడుతున్న బలగాలు
- ♦ ఆయన స్వస్థలం తాడ్వాయి మండలం కాల్వపల్లి
- ♦ లొంగుబాటు ప్రయత్నాలపైన సోషల్ మీడియాలో వైరల్.
- ♦ దామోదర్ పేరిట నాయకులు వ్యాపారులకు ఫోన్ కాల్స్?

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి** మావోయిస్టు అగ్రనేత రాష్ట్ర కమిటీ నాయకుడు బడే చొక్కారావు @ దామోదర్ కోసం పోలీసుల కూంబింగ్ ముమ్మరం చేశారు. ములుగు,భూపాలపల్లి జిల్లాల సరిహద్దుల్లో జల్లెడ పడుతున్న పోలీసుబలగాలు ఎప్పుడు ఏ వార్త వినవలసి వస్తుందో తెలియక అటవీ గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మేడారం అడవి ప్రాంతంలో బడే చొక్కారావు & దామోదర్ షెల్టర్ తీసుకున్నారన్న

మిగతా 2 లో...



## విద్యుత్ ఉత్పత్తి చేయడంలో సోలార్ శక్తి కీలకం



(మొదటి పేజీ తరువాయి...)

కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిలతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గురువారం ప్రారంభించారు. సౌర విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సోలార్ ప్యానల్ వద్ద ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడల్ సోలార్ విలేజ్ కింద ఎంపికైన ఆత్మకూరు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్యానల్ గురించిన వివరాలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. గ్రామంలో 1171 గృహ జ్యోతి సర్వీసులకు ప్రతి గృహం పైన రెండు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ యూనిట్ ను అమర్చనున్నట్లు అధికారులు తెలియజేశారు. సౌర విద్యుత్ ను గృహ అవసరాలకు సరిపోగా మిగిలిన విద్యుత్తును నెట్ మీటర్ ద్వారా గ్రిడ్ కు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. దీంతో గృహ వినియోగదారులు అదనపు ఆదాయం పొందుతారని వివరించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న 468 వ్యవసాయ పంప్ సెట్లకు 7.5 కిలోవాట్ల సోలార్ యూనిట్ను అమర్చనున్నట్లు పేర్కొన్నారు. సోలార్ యూనిట్లకు అయ్యే వ్యయం (సుమారుగా 48.35 కోట్ల ఎమ్మెన్నార్ ఈ రాయితీ మినహా) తెలంగాణ ప్రభుత్వం భరించి గృహాలకు, వ్యవసాయ పంపు సెట్లకు ఉచితంగా తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా అందిస్తుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరి, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, డీఈ మల్లికార్జున్, టీజీ రెడ్కో డీఎం మహేందర్ రెడ్డి , తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ చేపట్టాలి



(మొదటి పేజీ తరువాయి...)

రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి నూరు శాతం అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా కార్మిక వ్యయాలు తగ్గించి దిగుబడులు పెంచే విధంగా రైతులను ప్రోత్సహించాలని, భూసార పరీక్షల ద్వారా సరైన ఎరువుల వినియోగంపై రైతులకు అవగహన కల్పించాలని తెలిపారు. డిజిటల్ వ్యవసాయ మిషన్, పిఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలలో అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తిచేయాలని, నమోదు చేసుకున్నరైతులకు రైతు బీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు.యూరియా కొరకు రైతులు యాప్ ద్వారా నమోదుకు రైతు వేడుకల్లో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.వ్యవసాయ రంగం జిల్లా ఆర్థికాభివృద్ధికి కీలకమని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పాల్, రమేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ముమ్మరంగా పోలీసుల కుంబింగ్

(మొదటి పేజీ తరువాయి...)

పక్క సమాచారంతో కూంబింగ్. ముమ్మరం చేసినట్లు పలువురు వాపోతున్నారు. ఇంటెలిజెన్స్ సమాచారంతో ములుగు, పస్రా,తాడ్వాయి, ప్రాంతాలలో ఐ హాలర్ట్ ప్రకటించిన పోలీసులు.మావోయిస్టు పార్టీ అగ్రనేత బడే చొక్కా రావు, & దామోదర్ స్వస్థలం తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామం. భారీ బలగాల మోహరింపుతో ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో యుద్ధ వాతావరణం నెలకొంది. చతిస్గడ్ రాష్ట్రం నుండి మావోయిస్టులను తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా పహారా కాస్తున్న పోలీసులు. ప్రధాన రహదారులపై చెక్ పోస్ట్లు ఏర్పాటు చేసి వాహనాల ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీసులు. అటు చతిస్గడ్ కర్రగుట్టలో ఎదురు కాల్పులు. ఇటు తెలంగాణ ములుగు జిల్లా ఏజెన్సీ అడివి ప్రాంతాల్లో దామోదర కోసం పోలీసుల వేట కొనసాగడం.తో అటవి గ్రామాలలో యుద్ధ వాతావరణం నెలకొంది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బడే దామోదర్ అలియాస్ చుక్కారావ్ ఎక్కడ? ఇటీవల్ల సాగుతున్న వరుస లొంగబాట్లు. ఎన్కౌంటర్ల నేపథ్యంలో. దామోదర్ వ్యూహం ఏమిటి! ఒకవైపు చతిస్గడ్. తెలంగాణ సరిహద్దుల్లో ఉన్నాడని. అంటుండగా. మరోవైపు లొంగుబాటు ప్రయత్నం చేస్తున్నాడని. వైరల్ అవుతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ . చతిస్గడ్. సౌత్ బస్తార్. ఏఓబి లో కీలకమైన బడే దామోదర్ ఎక్కడున్నాడు. అసలు ఏం జరుగుతోందని చర్చ జరుగుతుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వ పల్లికి చెందిన బడే దామోదర్ ది సిపిఐ మావోష్టు ఉద్యమ చరిత్ర. ఓ అధ్యాయం. రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న యాపా నారాయణ. అలియాస్ హరి భూషణ్.2021 జూన్ 21న కోవిడ్ బారిన పడి మృతి చెందగా. ఆ తర్వాత కొద్ది రోజులకే ఆయన బాధ్యతలను దామోదర్ కు పార్టీ అప్పగించింది. తెలంగాణ చతిస్గడ్ సరిహద్దుల్లో కీలకంగా మారిన ఆయన ఏడాది జనవరిలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయింది. వారం రోజుల తర్వాత దామోదర్ బతికే ఉన్నట్లు మావోయిస్టు పార్టీ నాయకత్వం ప్రకటించింది. ఈ 11 మాసాల వ్యవధిలో మావోయిస్టు పార్టీ నాయకత్వం. ఎంతగానో నష్టపోయింది. అగ్ర నేతలు ఎన్కౌంటర్ లో మృతి చెందడం. కేంద్ర కమిటీ నాయకులు దళ సభ్యుల తో సహా ఆయుధాలతో లొంగిపోవడం లాంటి సంఘటనలు జరిగాయి. ఇదే క్రమంలో ఏఓబి సరిహద్దు మారేడుమిల్లి. ఏరియాలో జరిగిన రెండు ఎన్కౌంటర్లో. హెడ్మా సహా 13 మృతి చెందడం. పదుల సంఖ్యలో విజయవాడలో మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ప్రకటించడం. ఆ పార్టీ మునగడకు సవాలుగా పరిణమించింది. ఇదే సమయంలో. బడే దామోదర్. అలియాస్ చుక్కా రావ్. కొయ్యడ సాంబయ్య అలియాస్ అజాద్. కంకణాల రాజిరెడ్డి. అలియాస్ వెంకటేష్. తదితరులు లొంగిపోతారన్న ప్రచారం జరిగింది. కానీ అధికారికంగా ఎటు వైపు నుంచి కూడా ప్రకటన వెలువడ లేదు.

### దామోదర్ పేరుతో ఫోన్ చేసింది ఎవరు?

కాల్వ పల్లికి చెందిన మావోయిస్టు అగ్రనేత బడే దామోదర్ పేరిట కొందరు రాజకీయ నాయకులు. వ్యాపారులకు ఫోన్లో వస్తుండడం. కలకలంగా మారింది. తాను దామోదర్ నంటూ ఫోన్ చేస్తున్న సదరు వ్యక్తి. జిల్లా అటవీ ప్రాంతానికి చెందిన ఓ నాయకుడిని కలిసి డబ్బులు ఇవ్వాలని సూచించడం వివాదాస్పదమతోంది. ఇటీవల ఇద్దరు అధికార పార్టీ నాయకులు ముగ్గురు ఇసుక వ్యాపారులకు దామోదర్ పేరిట రావడం ఆ ఫోన్లో మాట్లాడినప్పుడు విషయాలను బహిర్గంగానే మాట్లాడుకుంటూ ఉండటం గమనార్హం. నిత్య నిర్బంధం మధ్య దామోదర్ ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడు. అన్న చర్చ జరుగుతున్న తరుణంలో. దామోదర్ వాయిస్ తో ఫోన్లు చేస్తున్నది ఎవరు.? ఒక వేళ దామోదర్ అయితే ఎవరిని కలవమన్నారు అనే అంశాలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి.

# బెల్టు షాపులపై మద్యం మాఫియా రైడింగ్ లు

**పర్వతగిరి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో మద్యం వ్యాపారం మాఫియా స్థాయికి చేరిందా అనే అనుమానాలు బలపడుతున్నాయి. మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి తమ పరిధిలోని బెల్టు షాపుల నిర్వాహకులపై ఆధిపత్యం చెలాయిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బెల్టు షాపుల యజమానులు తప్పనిసరిగా తమ వద్ద నుంచే మద్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే బెదిరింపులు, హెచ్చరికలు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ ఆదేశాలను అమలు చేయడానికి ప్రత్యేకంగా ఒక టీంను ఏర్పాటు చేసి గ్రామగ్రామాల్లో రైడింగ్ లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అధికారుల్లా ప్రవర్తిస్తూ బెల్టు షాపులపై దాడులు చేయడం, మద్యం బాటిళ్లను తనిఖీ చేయడం వంటి పనులు చేస్తుండటంతో సిండికేట్ తీరు ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. అసలు వీరు ఎవరు? వీరికి ఈ అధికారం ఎవరు ఇచ్చారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ రైడింగ్ కు వెళ్లిన సమయంలో తురుకల సోమారం వద్ద సిండికేట్ టీంకు రోడ్డు ప్రమాదం జరగడం వారి దందాను బట్టబయలు చేసింది. ప్రమాదంతో విషయం బయటకు రావడంతో మండలమంతా మద్యం సిండికేట్ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని రైడింగ్ లు చేయడం దండనార్హమైన నేరమని, అధికారులకే లేని అధికారాన్ని సిండికేట్ స్వయంగా వినియోగించుకోవడం అనుమానాస్పదంగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు. మద్యం వ్యాపారం పేరుతో అక్రమ లాభాల కోసం ఈ మాఫియా పుట్టుకొచ్చిందా? లేక అధికారుల అండదండలతోనే ఈ దందా సాగుతోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సిండికేట్ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖలు తక్షణమే స్పందించి విచారణ జరిపి, రైడింగ్ లు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మద్యం వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ పేరుతో సిండికేట్ దందా నడుస్తోందా? లేక పర్వతగిరి మండలం మద్యం మాఫియాకు అడ్డాగా మారుతోందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల నోట వినిపిస్తున్నాయి.

### మద్యం వ్యాపారులు ఆదేశాలతో ప్రాణాపాయస్థితిలో యువకుడు..

పూస సతీష్ తండ్రి కుమారస్వామి, (35) రాయపర్తి గ్రామ నివాసి. పర్వతగిరి లో నిర్వహిస్తున్న సిండికేట్ షాప్ లో పనిచేస్తుంటే రెండు రోజుల క్రితం పనిలో భాగంగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయం కావడంతో హనుమకొండలోని గార్డియన్ హాస్పిటల్ తరలించడం జరిగింది అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం గార్డియన్ హాస్పిటల్ వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని ఏఐజీ హాస్పిటల్ కు తరలించడం జరిగింది సమాచారం.అక్కడ వైద్య పరీక్షలు చేసిన తర్వాత బ్రెయిన్ సర్జరీ చేయవలసి ఉంది. అందుకుగాను లక్షల్లో ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడం జరిగింది. కానీ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉన్నాడు. అతనికి భార్య మరియు ఇద్దరు ఆడపిల్లలు వయసు (3) మరియు ఒక (1) సంవత్సరం గల పిల్లలు ఉన్నారు. కావున దయచేసి మీకు తోచిన సహాయం చేసి ప్రాణాలు కాపాడగలరని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. 9912552897, 6300370245.

## జిల్లాలో 8 పాఠశాలలు పీఎం శ్రీకి ఎంపిక

(మొదటి పేజీ తరువాయి...)

క్షేత్ర పర్యటనలు, ఇండస్ట్రియల్ విజిట్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు, క్రీడా సామగ్రి, బోధనా సామగ్రి, విద్యార్థులకు ఐడీ కార్డులు, బాలికలకు శానిటరీ న్యాప్కిన్స్, వృత్తి విద్యా పరికరాలు, చైల్డ్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ చర్యలు, విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ (కరాటే) శిక్షణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే ఈ నెలాఖరులోగా అవసరమైన సామగ్రి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు ఆధారిత హాజరు 100 శాతం నమోదు అయ్యేలా జిల్లా విద్యాశాఖ అధికారి నుండి మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , డీఈఓ రాజేందర్, పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కొత్తపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొడగాని సునిత–రాజేష్ఖన్నా దంపతులు శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, త్యాగాలను స్మరించుకున్నారు. హిందూ సంప్రదాయాలు, సంస్కృతిని రక్షించేందుకు ఆయన చేసిన పోరాటం ఆదర్శప్రాయమని వక్తలు పేర్కొన్నారు. గ్రామ యువకులు, పెద్దలు కలిసి శివాజీ మహారాజ్ జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం భక్తి, దేశభక్తి వాతావరణంలో జరిగింది.

# 12 ఎండ్లకు గోదావరి పుష్కరాలు

- పుణ్య స్థానాల కోసం ఘాట్లు ఏర్పాటు చేసే దిశగా అధికార యంత్రాంగం

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి**

2027లో వచ్చే పెద్ద పుష్కరాలు గోదావరి పుష్కరాలుగా ఖరారు చేశారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పెద్ద పుష్కరాలకు ఏర్పాట్లను గురువారం ములుగు ఆర్డిఓ వెంకటేష్ ఆధ్వర్యంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఏటూర్ నాగారం మండలం-లోని రామన్నగూడెం. ముళ్లకట్ట వద్ద పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పరిసరాలను పరిశీలించారు.గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26 నుండి 2027 జూలై 7 వరకు 12 రోజుల పాటు జరగనున్నాయి.ఈ పుణ్యక్రియలో లక్షలాది భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తే ఆధ్యాత్మిక ఆధ్యాత్మిక విజ్ఞానాలు, ప్రార్థనలు చేస్తారు.





**ప్రారంభం:** 26 జూన్ 2027
**ముగింపు:** 7 జూలై 2027
**వ్యవధి:** 12 రోజులు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. వచ్చేయడాది పుష్కరాలు సందర్భంగా ఏటూర్ నాగారం మండలంలోనీ రామన్నగూడెం ముల్లకట్ట ప్రాంతాల్లో ఘట్లను ఏర్పాటు చేసి పుణ్యం స్నానాలు ఆచరించే విధంగా తగిన ఏర్పాటు చేయడం కోసం పరిశీలించినట్లు ఆర్డిఓ వెంకటేష్ తెలిపారు, గోదావరి వరద నీరు మరింత లోతుగా ఉంటే వాటిని ఇసుక బస్తాలతో పూడ్చివేయాలన్నారు మెట్లు మరింత వెడల్పు చేసి భక్తులకు సౌకర్యంగా ఉండేవిధంగా చూడాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. గోదావరిలో వరద నీరు ఎక్కడ ఎక్కువుంటుందో అక్కడ ఘట్లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. పుణ్యస్థలాలకు వచ్చే భక్తులు ఆర్టీసీ. ప్రైవేటు వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాట్లపై స్థానిక ప్రజలతో చర్చించారు, దానికి ఏటూర్ నాగారం స్థానిక సీఐ శ్రీనివాస్ పార్కింగ్ విషయంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ రాహుల్. ఎంపీడీవో శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు. రామన్నగూడెం గ్రామ సర్పంచ్ గద్దల నవీన్. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే ఒత్తిళ్లను జయించడం అలవర్చుకోవాలి

- సోమారం గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్



**పర్వతగిరి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** చదువు ద్వారా మాత్రమే పేదరికం ని జయించగలమని సోమవారం గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ అన్నారు. స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కడి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్లు అందజేశారు. పాఠశాలకు నెబ్లైజర్ పరికరాన్ని ( శ్వాసను అందించే పరికరం ) అందించారు. స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడల సిద్దు ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ గర్ల్స్ కన్వీనర్ తేజస్విని అధికార ప్రతినిధి గారె జయరాజ్ లు మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎటువంటి ఆందోళనకు గురివి కావద్దని ప్రశాంతమైన మనసుతో పరీక్షలను ఎదుర్కోవాలని అన్నారు. అమ్మాయిలు ఒత్తిళ్లను జయించడం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ రజిత పర్వతగిరి మండల స్వేరో నాయకులు జైపాల్, విజయ్, నవీన్, వినోద్ కస్తూర్బా సి ఆర్ టి లు స్వప్న, విజయ, శోభారాణి, రాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ముమ్మరంగా అభివృద్ధి పనులు



**పర్వతగిరి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** పర్వతగిరి మండలం ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు చక్రం తండా, భూక్య తండా,బిచార్యా తండా, నల్లబోడు తండా,ధరంసోత్ తండాలకు రెండువందల పై చిలుకు వీధి దీపాలు పంచాయతీ సిబ్బంది బిగించడం జరిగిందని సర్పంచ్ మూడు సూనిత విరన్న తెలిపారు. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ నిరుయోగంగా ఉన్న గ్రామపంచాయితీ అటో మరమ్మతులు చెపించి గ్రామస్తులకు పంచాయతీ సిబ్బంది కి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని,పంచాయితి పరిధి లో ఉన్న అన్ని తండాల్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తోలగించామని త్వరలో గ్రామపంచాయతీ నర్సరీ నుండి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటిస్తామని అన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్ గడ్, ఫిబ్రవరి19, (ప్రజాజ్యోతి ):** మండల కేంద్రానికి చెందిన బొమ్మెర సంధ్య (32) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిన్న వయసులోనే ఆకస్మిక మరణం కుటుంబానికి తీరని లోటని తెలిపారు. చిన్న పిల్లలు తల్లి ప్రేమకు దూరం అవడం అత్యంత బాధాకరమని వెల్లడించారు. భవిష్యత్ లో ఏ అవసరం వచ్చిన అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇలాంటి కష్టసమయంలోనే మనో ధైర్యాన్ని కోల్పోకూడదని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు రాజకీయ పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షుడుగా అవకాశం ఇవ్వాలీ

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి




**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :** రాజకీయ పార్టీలపై విశ్లేషణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర నాయకులువావిలాల స్వామి మాదిగ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలలో ఏజెన్సీ ప్రాంత మాదిగలకు కాంగ్రెస్. బిజెపి బిఆర్ఎస్. సిపిఐ .సిపిఎం . పార్టీలు ములుగు ఏజెన్సీప్రాంతంలో ఈ పార్టీలకు నాయకత్వం వహిస్తున్నటువంటి నాయకులు అని చెప్పుకునేవారు గత స్వతంత్రానికి ముందు నుంచి ఈ ప్రాంతంలో జీవిస్తున్న మాదిగలకు రాజకీయ పార్టీల నాయకులు మండల జిల్లా అధ్యక్షులుగా పార్టీకి ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించకపోగా మాదిగలను ఓటర్లుగా ఎన్నికలు రాగానే జెండాలు మోసే కాడ వాల్ పోస్టర్లు వేయించుకునే కాడ లేదా ప్రభుత్వ లు ప్రవేశపెట్టే వివిధ పథకాల ప్రచారం చేయించుకునే కాడ తప్ప మాదిగలకు రాజకీయ పార్టీలలో పూర్తిస్థాయిలో ప్రాతినిధ్యం లేకుండా పోతుంది ఈ పార్టీలకు నాయకత్వం వహించే అగ్రభాగాన ఉన్నటువంటి నాయకుల్లారా మేమెందుకు అధ్యక్షులం కాకూడదు మా మాదిగ ప్రజలకు రాజకీయ ప్రాతినిధ్యం ఎందుకు ఇవ్వట్లేదు అని ములుగు జిల్లాలోని పూర్తి ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నటువంటి మాదిగలు రాజకీయ ప్రాతినిధ్యం అడుగుతున్నారు మా జనాభా నిష్పత్తి ఉంది మా నిష్పత్తి ఉండి కూడా మమ్ముల రాజకీయంగా అణచి వేస్తూ ఇంకా వివక్షత చూపుతున్నటువంటి రాజకీయ పార్టీలకు నాయకత్వం వహించే నాయకుల్లారా ఇప్పటికైనా కళ్లు తెరిచి మా వైపు చూడండి మీరు గద్దెనెక్కడానికి మేము జెండాలు మోయాలి . జేజేలు కొట్టాలి మీరు గద్దెనెక్కిన తర్వాత మా వర్గాల ప్రజల కోసం కనీసం పట్టించుకోరు ఎందుకు మా మీద ఇంత వివక్షత మా ప్రజలు వేసే ఓట్లు చెల్లవా అగ్రకులాల వారికే అవకాశాలు కల్పిస్తారా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయిస్తూ ఎస్సీ ఎస్టీ ప్రాంతాలలో పనులు మంజూరు అయితే మా కోసం మంజూరైనటువంటి నిధులు మాకు ఖర్చు పెట్టి మేము డెవలప్ కావాల్సిన బడ్జెట్ను రాజకీయ పార్టీలలో ఉన్న అగ్ర వర్ణ నాయకులు మాకు పంచి ఇస్తేనే మేము ఆ పని చేయాలి . ఎందుకు ఇంత చిన్నచూపు మాపై ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మా అభివృద్ధి కోసం కేటాయిస్తే మా అభివృద్ధిని కూడా వాళ్ల చెప్పు చేతుల్లో పెట్టుకొని మాపై రాజకీయ అగ్ర భాగాల్లో ఉన్నటువంటి నాయకులు మేము ఇస్తేనే పని చేయాలి తప్ప అని మా మీద పెత్తనం చెలాయిస్తూ ఆర్థిక అభివృద్ధి చెందకుండా మాదిగ ప్రజలను అణిచివేస్తున్నారు . ఇకనైనా రాజకీయ పార్టీ నాయకుల్లారా ములుగు జిల్లా రాజకీయ పార్టీలో పని చేస్తున్న మాదిగ ప్రజలకు రాజకీయంగా నిర్ణయ ధికారం ఉండే పదవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పిల్లలే దేశ భవిష్యత్తు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి:** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోనీ రామాలయం కి చెందిన చిక్కుల చంద్రబాబు లక్ష్మి. దంపతుల ప్రథమ కుమార్తె . పావని. క్రాంతి కుమార్. దంపతులకు కవల పిల్లలు జన్మించడంతో మండల కేంద్రంలోని వారి స్వగృహంలో స్థానికంగా 21వ రోజు ఫంక్షన్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షుడు చిటమట రఘు. ఆర్ టి సి.డైరెక్టర్ వసంత శ్రీనివాస్. గ్రామ కమిటీ కార్యదర్శి సరికొప్పుల శ్రీను నాయకులు గంపల శివకుమార్. ఎస్టీ సెల్ అధ్యక్షుడు చెల్ల వినయ్. నాయకులు మదరీ రాంబాబు. చిక్కుల మానస. విజయ్. అతిథులుగా హాజరై, ఇటీవల జన్మించిన కవల పిల్లలను వారి తల్లిదండ్రులతో కలిసి ఆశీర్వదించారు.పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు బాగుండాలిని కోరుతూ నాయకులు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను అభినందించి, పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ వాతావరణం ఆనందభరితంగా మారింది. చిన్నారులకు కానుకలు అందజేసి, కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "పిల్లలే దేశ భవిష్యత్తు. వారికి మంచి విద్య, ఆరోగ్య పరిరక్షణ అందించేందుకు సమాజం మొత్తం బాధ్యతగా ముందుకు రావాలి" అని పేర్కొన్నారు.ఈ వేడుక గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న సంగి రవి



**టేకుమట్ల ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి :** టేకుమ ట్ల మ ండ ల ంలోని దుబ్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బిక్కినేని సంపత్ రావు తండ్రి బిక్కినేని మెట్టెలరావు గురువారం అనారోగ్యంతో మృతి చెందినారు. వారి పార్టీవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరమార్శించి. అనంతరం అంతక్రియల్లో పాల్గొన్న టేకుమట్ల మండల ఎంపిటిసి ల ఫోరం మాజీ అధ్యక్షులు సంగి రవి.వారి వెంట బిల్లకంటి ఉమేందర్ రావు,నాగుల సంపత్, బిక్కినేని కిషన్ రావు తదితరులు పాలుగోన్నారు.

## బి ఆర్ ఎస్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడుని పరామర్శించిన యువ నాయకులు



**రాయపర్తి ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పోగులకొండ వేణు కిడ్నీ సమస్యతో బాధపడుతూ హనుమకొండలోని విశ్వాస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా గురువారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన మండలం బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు వుబ్బని సింహాద్రి, పెదగాని జీవన్, పిల్లి రమాకాంత్, అయిత రాజు, అయిత కంతుల జంపి, గారే నరేష్, ఐత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్టాండ్ కు మౌలిక వసతులు కల్పించాలి



**జఫర్ గడ్,ఫిబ్రవరి19, ప్రజాజ్యోతి :** జఫర్ గడ్ మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసి బస్టాండ్ కు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ గురువారం జఫర్గడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ డిపో 1 మేనేజర్ పుప్పాల అర్పితను మర్యాద పూర్వకంగా కలిసి టాయిలెట్స్ త్రాగునీరు లైటింగ్స్, బస్టాండు ప్రహరీ గోడ,సిసీ రోడ్ నిర్మాణం కోసం జఫర్గడ్ యూత్ అసోసియేషన్ తరపున వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.డిపో మేనేజర్ స్పందించి తగిన చర్యలు,మౌలిక వసతులు త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సర్వాయిపేట క్రీడాకారులు

- **ఆర్థిక సహాయం అందించిన సర్వేపేట సర్పంచ్**

**పలిమెల ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం సర్వాయిపేట గ్రామపంచాయతీకి చెందిన క్రీడాకారులు సీఎం కప్ కబడ్డీలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. మారుమూల అటవీ ప్రాంతమైన పలిమల మండల సర్వాయిపేట గ్రామపంచాయతీకి చెందిన క్రీడాకారులు పెద్ది భవాని, గావిడి శశిత, సోమనపల్లి సురేంద్ర లు రాష్ట్రస్థాయిలో సీఎం కప్ కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని గ్రామ సర్పంచ్ లంగారి రాజు తెలుపుతూ మరోపక్క క్రీడాకారులకు ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయని తెలుపకనే తెలిపారు వారి తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలని, రెక్కాడితే గాని డొక్కాడని ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారని తెలుపుతూ క్రీడాకారులను ఆర్థిక ఇబ్బందులు అడ్డంకులు కావద్దని అధికారులు, నాయకులు చొరవ తీసుకొని ఆర్థికంగా సహాయం అందించాలని కోరుకుంటూ తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేశానని తెలిపారు. మన గ్రామానికి మన మండలానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవాలని క్రీడాకారులను కోరారు. క్రీడాకారులకు ప్రోత్సహిస్తూ అన్ని రకాల సహకరించిన నాయకులకు, అధికారులకు మరియు పిఈటి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్వాయిపేట గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఇక్కత్ కళాకారుల జీవనోపాధి మెరుగు పడాలి
# ఎల్లంలకి గుర్తింపు రావాలి

- **జిల్లా యంత్రంగం తర పున పూర్తి సహకారం**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) :** ఇక్కత్ చేనేత కళాకారుల జీవనోపాధి మెరుగుపరచడానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. యునైటెడ్ వే హైదరాబాద్, పెర్నోడ్ రిచార్డ్ ఇండియా ఫౌండేషన్ లు కలిసి చేనేత మహిళా ప్రావిణ్య త శిక్షణ కార్యక్రమాన్ని ఎల్లంల లోని వివర్స్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ జనగామలో కూడా ఇక్కత్ మార్కెటింగ్ పెరగాలన్నారు. మహిళలు కొత్త విషయాలను నేర్చుకోవడంలో ఆసక్తి చూపుతారన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ కి తగ్గట్టుగా కొత్త కొత్త డిజైన్ లను నేర్చుకోని వ్యాపార రంగం లో రాణించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా చేనేత కళాకారులకు రుణాలను మంజూరు చేస్తామని, సద్వినియోగం చేసుకొని, వ్యాపార రంగాన్ని విస్తరించుకోవాలన్నారు. బ్రాండింగ్, మార్కెటింగ్, సేల్స్ మొదలగు అంశాల్లో మార్పులు రావాలన్నారు. మిగతా వారికి స్ఫూర్తి కలిగేలా ఈ గ్రామ మహిళ చేనేత కళాకారులూ చేనేత రంగం లో అభివృద్ధి చెందాలన్నారు. మనకు ఉన్న కళలతో మన ఊరి లోనే వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలన్న టెక్నిక్స్ తెలుసుకుంటే ఉపాధి కోసం ఎక్కడికో వెళ్లి కష్ట పడాలిసిన అవసరం రాదన్నారు. ఈ కార్యక్రమంలో 50 మంది ప్రీ-లూమ్, 40 మంది లూమ్, 20 మంది నేచురల్ డైయింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు, 77 మంది వృద్ధులు, ప్రత్యేక సామర్ధ్య ధారులకు మోధా పెడల్ లిఫ్టింగ్ మెషిన్లు పంపిణీ చేశారు. 500 మంది చేనేత కళాకారులకు కంటి స్క్రీనింగ్ చేసి 400 మందికి కళ్లద్దాలని అందజేశారు. ఈ సమావేశంలో పద్మశ్రీ చింతకింది మల్లేశం, యుడబ్ల్యుహెచ్ సీఈఓ రేఖా శ్రీనివాసన్, రిటైర్డ్ బ్రిగేడియర్ గణేశం పల్లె, డిజైనర్ కొండా కవితా రెడ్డి, పీఆర్ ఐఎఫ్ నుంచి స్మృతి పటార్, లోవిష్ మల్హోత్రా, సొసైటీ ప్రెసిడెంట్ బిర్రు వెంకటేశం, శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

- **బజరగ్దల్ వరంగల్ జిల్లా సంఘటన మంత్రి శివరాములు**



**ఏటూరునాగారం ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :**ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని హిందు సమాజం కోసం పోరాటం చేయాలని బజరగ్దల్ వరంగల్ జిల్లా సంఘటన మంత్రి శివరాములు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బజరగ్దల్ ములుగు జిల్లా సుంకరి ప్రవీణ్, మండల సంఘటన అధ్యక్షుడు వద్ది నరేష్ ఆద్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ఓడవాడ నుంచి శివాజీ జంక్షన్ వరకు బైక్ ర్యాలీ, శోభాయాత్రను నిర్వహించారు. శివాజీ జంక్షన్‌లో ద్వజం(జెండాను) శివరాములు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఇంటిలో ఒక శివాజీగా మారాలని, హిందువులపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలన్నారు. ఐక్యంగా ఉద్యమాలు చేసేందుకు యువత నడుం కట్టాలన్నారు. లవ్‌జీహాది, మాతమార్పిడిపై ఎదురుదాడులు చేయాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్క హిందువుకు అన్యాయం జరిగినా వెంటనే కద్గం తీసుకొని ఉద్యమానికి తరలివెళ్లాలన్నారు. దేవాలయాలు, హిందు నాయకుల విగ్రహాలను కాపాడుకోవాలన్నారు. ప్రతి పల్లెల్లో శివాజీ స్పూర్తిని నింపాలని కోరారు. కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, కోశాధికారి దీనబాంధవస్వామి, బీజేపీ అధ్యక్షుడు చక్రవర్తి, జనార్ధన్, జూపాక పవన్, రాజేష్, అఖిల్, రాధాకృష్ణశర్మ, గాడిచర్ల రాజశేఖర్, అర్జున్ సింగ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో జాతీయ స్థాయి హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ విజయవంతం

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):**నగరంలోని బొల్లికుంటలో గల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో గురువారంవిఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో “డిజైనింగ్ ఆఫ్ వి.ఎల్.ఎస్.ఐ చిప్స్ యూజింగ్ బ్యాక్-ఎండ్ టూల్స్ (మైక్రో విండ్)” అనే మూడు రోజుల జాతీయ స్థాయి హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌ను ఫిబ్రవరి 17 నుండి 19 వరకు నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో వి.ఎల్.ఎస్.ఐ యొక్క ప్రాథమిక అంశాలు, డిజైన్ ఫ్లోపై అవగాహన కల్పించడంతో పాటు, ముఖ్యంగా ఫ్రంట్ ఎండ్ మరియు బ్యాక్ ఎండ్ వి.ఎల్.ఎస్.ఐ ప్రక్రియలపై విశదీకరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో విభాగాధిపతి డా. వి. సుధీర్ రాజా వి.ఎల్.ఎస్.ఐ డిజైన్‌లో బ్యాక్-ఎండ్ టూల్స్ ప్రాధాన్యతను మరియు సెమీకండక్టర్ పరిశ్రమలో వాటి కీలక పాత్రను వివరించారు. సమన్వయకర్తలు డా. బి. సతీష్, డా. కోటేశ్వరరావు మరియు రాజేంద్ర ప్రసాద్ మూడు రోజుల పాటు హ్యాండ్స్-ఆన్ సెషన్లు నిర్వహించి, డిజిటల్ గేట్ల కాన్సెప్ట్‌లను స్కీమాటిక్ నుండి లేఅవుట్ ఫిజికల్ డిజైన్ వరకు విద్యార్థులకు ప్రాక్టికల్‌గా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కె. ప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. తిరుపతి రావు, విభాగాధిపతి డా. వి. సుధీర్ రాజా, సమన్వయకర్తలు డా. బి. సతీష్, డా. కోటేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్ మరియు అధ్యాపకులు పాల్గొని వర్క్‌షాప్‌ను విజయవంతంగా ముగించారు.




## కోటగుళ్లలో డాక్టర్ నవీన్ కుమార్ దంపతుల పూజలు



**గణపురం ఫిబ్రవరి19 ప్రజాజ్యోతి:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో గురువారం జగిత్యాల జిల్లా మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కోదూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గోశాల గోమాతలకు పండ్లను అందజేసి గోశాలలో పనిచేస్తున్న గణేష్ కు రూ.24 వేల వేతనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



# ములుగు మున్సిపాలిటీలో కొలువుదీరిన నూతన పాలక వర్గం

- హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీ నూతన పాలకవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం గురువారం ములుగు మునిసిపాలిటీలో జరిగింది.ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి,వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జాలు 18 మంది గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ హాజరై మాట్లాడారు. ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి,వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జాలను,అదేవిధంగా కౌన్సిలర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొంది బాధ్యతలు చేపట్టిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపి నూతనంగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులను పార్టీలకతీతంగా అభివృద్ధి చేసేవిధంగా అందరూ కలిసి ములుగును వెలిగించాలని సూచించారు. మంత్రి సీతక్క ఇప్పటికే ములుగులో పలు అభివృద్ధి పనులు చేశారని మరింత అభివృద్ధి చేసుకునేవిధంగా సహకరించి పనులను చేసుకోవాలని మరొకసారి వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు,యూత్ నాయకులు,మహిళా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,వివిధ చైర్మన్లు, డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అక్షర సమరం చేస్తున్న పత్రిక ప్రజాజ్యోతి

- ములుగు డిపిఆర్ఓ రఫిక్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం చేస్తున్న పత్రిక ప్రజాజ్యోతి దినపత్రిక అని ములుగు డిపిఆర్ఓ రఫిక్ అన్నారు.గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ప్రజాజ్యోతి -2026 నూతన డైరీనీ ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎనగందుల శంకర్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాయితీతో కూడిన జర్నలిజం ఎవరికి భయపడకుండా పనిచేసినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. పత్రికలు నిష్పక్షపాతంగా సమస్యలను బయటకు తీస్తే అవి పరిష్కారమై చాలామందికి న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ వీడియోగ్రాఫర్ నిజాముద్దీన్,రిపోర్టర్లు చుంచు రమేష్,ఆలుగొండ రమేష్,సంగ రంజిత్,ఆవుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు



**ఖానాపురం /ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** ఖానాపురం మండలం బుధరావుపేటలో రోడ్డు ప్రమాదాల నివారణకు సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. హనుమాన్ ఆలయకూడలి లోని నాలుగు రహదారుల పై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుని సర్పంచ్ చేపట్టిన చర్యలపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన



**టేకుమట్ల ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి:** టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం రోజున పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన నిమిత్తం వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుకొట్టె ప్రసాద్ ఆధ్వర్యంలో సందర్శించారు.ఇట్టి కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి వివిధ పాఠ్యాంశాల పరీక్షాం శాలను,రాతాంశాలను క్రమమైన పద్ధతిలో చాలా క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల పరిశీలన తదనంతరము చాలా సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులు గణనీయమైన మార్కులు సాధించుటకుగాను ఉపాధ్యాయులు చేయవలసిన కార్యక్రమాల గురించి సముచితమైన రీతిలో తగు సూచనలు చేశారు.అదేవిధంగా జిల్లా స్థాయిలో అత్యున్నతమైన ఫలితాలు సాధించి జిల్లాకు మరియు మీ పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు హితోపదేశం చేశారు. ఇటు బృహత్ కార్యక్రమంలో పరిశీలన బృందం ఉపాధ్యాయ సభ్యులు ప్రకాష్,వరప్రసాద్,అశోక్,వెంకట్రావుపల్లి ప్రధానోపాధ్యాయులు రమేష్,రవీందర్,రాజు, భుజేంద్రాచారి, సుధాకర్,శ్రీధర్,నాగరాజు పాల్గొన్నారు.

# భద్రాచల రామయ్యకు భక్తితో గోటి తలంబ్రాల కార్యక్రమం





**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి19:** గణపురం మండలంలోని ధర్మారావుపేటలో గోటి తాళంబ్రాల కార్యక్రమం శ్రీ రామదాసు సేవ సమితి ఆధ్వర్యంలో మొదలు పెట్టి నేటికీ పదకొండు రోజులు అవుతుంది అని జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలనుండి భద్రాచలం సీతారాముల కల్యాణనికి గోటి తాళంబ్రాలు సేవ సమితి ఆధ్వర్యంలో పంపించడం జరుగుతుందని ఈ సంవత్సరం మన జిల్లతో పాటు హన్మకొండ జిల్లా ములుగు జిల్లాల నుండి కూడా ఈ సేవ సమితి నుండి ఈ సారి భారీగా గోటి తాళంబ్రాల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు ప్రతి రోజు భక్తి శ్రద్దలతో అందరు ఒక్కచోట చేరి సమిష్టిగా చేస్తున్నామన్నారు ఈకార్యక్రమం శ్రీ రామదాసు సేవ సమితి శ్రీ రామదాసు భజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈనాటి కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆరెందాల లలిత శంకరయ్య సేవ సమితి అధ్యక్షులు బెనికి రాజేందర్ ఉపాధ్యక్షులు పనికెలా శివకృష్ణ భజన మండలి అధ్యక్షులు ఆకుల దామోదర్ ఉపాధ్యక్షులు దూలం శంకర్ మహిళా సేవ సమితి అధ్యక్షులు పనికేలా వసంత ఉపాధ్యక్షులు జీడీ స్వర్ణలత సమితి సభ్యులు గందే శ్రీనివాస్ సింగం రాజవిరు పాలకుర్తి సాంబయ్య రౌతు ఓదెలు గందే పద్మ తిప్పని వినోద అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి వేడుకలు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని పురస్కరించుకొని గురువారం నగరంలోని రంగశాయిపేటలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక బొడ్రాయి విగ్రహం వద్ద రంగసాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్ వై ఎఫ్), హనుమాన్ సేవా సమితి, 42వ డివిజన్ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో శివాజీ చిత్ర పటాన్ని ప్రతిష్టించారు. ఉదయం భక్తులు, యువత, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, శివాజీ మహారాజు ధైర్యసాహసాలు, పరిపాలనా దక్షత, దేశభక్తి భావం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపనలో ఆయన చూపిన పట్టుదల నేటి తరానికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం అక్కడి నుండి పెద్దఎత్తున యువత ర్యాలీగా దేశభక్తి నినాదాలు చేస్తూ శంభునిపేట జంక్షన్ వద్దకు చేరుకుని అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో యువకులు, హిందూ బంధువులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శివాజీ మహారాజు స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. వేడుకలు శాంతియుతంగా, ఉత్సాహభరితంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో రంగశాయిపేట, శంభునిపేటకు చెందిన హిందూ బంధువులు, బిజెపి నాయకులు, ఆర్ వై ఎఫ్ బాధ్యులు, హనుమాన్ సేవా సమితి సభ్యులు, వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్




**నర్సంపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** నర్సంపేట పట్టణంలోని ఎస్ ఆర్ వొకేషనల్ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల కరెస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ అనేది జీవితంలో అత్యంత విలువైన కీలకమైన దశ అని, ఈ సమయంలో నేర్చుకున్న విలువలు సాధించిన జ్ఞానం భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని తెలిపారు కష్టపడి చదవడం, క్రమశిక్షణతో జీవించడం, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండడం ప్రతి విద్యార్థి జీవితాన్ని విజయవంతం చేస్తాయని ఆయన సూచించారు. అలాగే జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.కళాశాల ప్రిన్సిపల్ కొయ్యడి శిరీష మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా ఒక్క లక్ష్యాన్ని పెట్టుకొని చదివినట్లయితే ఆ లక్ష్యాన్ని చేధించవచ్చన్నారు విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, వారు సమాజానికి ఆదర్శంగా నిలిచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కొయ్యడి సరళ , కళాశాల వైస్ ప్రిన్సిపల్ అజ్మీర సూరయ్య, లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, లయన్ ప్రవీణ్, నువ్వునావత్ రమేష్, బాదావత్ దేవ్ సింగ్, దొంతరబోయిన నగేష్, బోడ వెంకన్న, బి.హరిభూషణ్ ఓరుగంటి సందీప్, ఓరుగంటి శ్వేత, జటోతు సునీత, శీలం షారోన్, శాతరాసి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- **సర్పంచ్ బత్తిని దశరథం**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 19,(ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, బండౌతపురం గ్రామ నూతన సర్పంచ్ బత్తిని దశరథం అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాపై నమ్మకంతో నన్ను గ్రామ సర్పంచిగా అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని తెలిపారు. గత పది సంవత్సరాలు గ్రామంలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే 6 గ్యారంటీలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతుందన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు దశలవారీగా అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు గ్రామంలోని ప్రజలందరూ పొందుతున్నారని గుర్తు చేశారు. ప్రతి రేషన్ కార్డు గల వారు సన్న బియ్యం తో సంతోషంగా కడుపు నిండా తింటున్నారని ఉన్నారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డు లేక అనేక ఇబ్బందులు గురైన వారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నారని పేదల అవసరాలకు అనుగుణంగా పాలన జరుగుతుందని పేర్కొన్నారు. బండౌతపురం గ్రామంలో సిసి రోడ్లు, సైడు కాలువలు, ఇంకా కొంతమందికి ఇందిరమ్మ ఇల్లు ఆవసరం ఉందని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే నాగరాజు సహకారంతో అన్ని పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తానని అన్నారు.

## ఆరూరి పై నిరాధారమైన విమర్శలు మానుకోవాలి

- **తూళ్ళ కుమారస్వామి**



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి :** ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఉండడంతో ప్రజలు తిరగబడుతూ ఉంటే జీర్ణించుకోలేక,ప్రజలను మభ్య పెట్టడం కోసం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పై కాంగ్రెస్ నాయకులు చౌకబారు విమర్శ చేయడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తూళ్ల కుమారస్వామి మాట్లాడుతూ మండలానికి గెస్ట్ హౌస్ అవి ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఏర్పాటు చేసిన ప్రజా ఆఫీసులు అని అట్టి ఆఫీసులలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు,పంపిణీ చేసిన సందర్భాలు కోకొల్లలు. మండలాల ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా అట్టి ఆఫీసులలో కి వచ్చి సమస్య లను పరిష్కరించుకునే వారని అన్నారు. ఇప్పుడు విమర్శించే మీ నాయకులు అప్పుడు బీఆర్ఎస్ పార్టీలో లేరా అని అన్నారు . మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, పట్టణ అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తుంది. మా నాయకుడి పైన 20 వేల ఎకరాల భూమిని కబ్జా చేసినట్లు చెబుతున్న మీరు దానిపైన ఎందుకు చర్యలు తీసుకోవాట్లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. ప్రభుత్వం ప్రజలకు, రైతులకు ఇస్తానన్న హామీలను మరిచి ప్రజలను మభ్యపెట్టడం కోసం మా నాయకుడిపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలి, అప్పుడు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న మీరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరిపోగానే స్థాయి మరిచిపోయి మా నాయకుడిని విమర్శిస్తే కార్యకర్తలం ఊరుకోబోమని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిలువేరు కుమారస్వామి గుజ్జ వీరన్న తుమ్మల అరుణ శ్రీధర్,బానోత్ జ్యోతి నవీన్,తుమ్మల యాకయ్య, చిలువేరు రామ రాజశేఖర్,మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, సోషల్ మీడియా కన్వీనర్ సిలువేరు శ్రీధర్ యాదవ్, గడ్డం కుమారస్వామి,మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, నాయకులు కొండేటి సంపత్, కొండేటి సుధాకర్, జన్ను రాములు, గడ్డం రాజు, ఎర్రం శ్రవణ్, కంచర్ల మహేష్,కన్నం కుమార్, గబ్బెట బాబు,కొండేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం





**వర్ధన్నపేట ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజా సేవలో భాగంగా ముఖ్యంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి, ఇళ్లు అందించే వరకు తన కృషిని కొనసాగిస్తారని పేర్కొన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ 8వ డివిజన్‌లో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ప్రజా సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. బుడగ జంగాల కాలనీలో కడమంచి రమేష్–మణెమ్మ, కడమంచి గణేష్–దేవి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా ముగ్గులు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుపేద కుటుంబాలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అందించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు.మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా రెండు ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను వేగవంతం చేసి అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిన ఘనత అని అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నా లేకపోయినా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎటువంటి ఆటంకం లేదని స్పష్టం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు యాదవ్, శ్రీనివాస్, మహిళా నాయకురాలు లింగం రజితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

- **శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి**
- **జక్కి శ్రీకాంత్**





**వర్ధన్నపేట ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో శోభాయాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించి యువత ఐక్యతను చాటారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ గ్రామ ప్రధాన వీధుల గుండా సాగింది.ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శమని అన్నారు. చిన్న వయసులోనే యుద్ధ విద్యల్లో ప్రావీణ్యం సాధించి, ధైర్యం, వీరత్వంతో మరాఠా సామ్రాజ్యంను స్థాపించి మొఘల్ సామ్రాజ్యంను ఎదిరించిన మహానేతగా శివాజీ మహారాజ్ చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. తల్లి జిజియా బాయి మార్గదర్శకత్వంలో హిందూ స్వరాజ్య స్థాపనకు కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు.శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హిందూ వాహిని కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి):** గురువారం మేడారం శ్రీ సమ్మక్క–సారలమ్మ వనదేవతలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు.వనదేవతల ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ 396 వ జయంతి వేడుకలు

- **శ్రీ శ్రీ చత్రపతి శివాజీ శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

**నర్సంపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ):** నర్సంపేట జై శివాజీ, జై భవానీ నినాదాలతో మార్మోగిన నర్సంపేట శివాజీ మహరాజ్ స్ఫూర్తి తో ధర్మ మార్గంలో నడుస్తూ, దేశభక్తితో, మన దేశాన్ని ప్రపంచానికి విశ్వగురువు గా మార్చడానికి ప్రతి భారత పౌరుడు కృషి చేయాలి అన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ 396 వ జయంతి ఉత్సవాలలో భాగంగా వరంగల్ రోడ్డు సర్కిల్ నుండి అంబేద్కర్ సెంటర్ వద్ద వరకు నిర్వహించిన ర్యాలీ లో భారీ సంఖ్యలో విచ్చేసిన కుల , మత ప్రాంతాలకతీతంగా భారీ సంఖ్యలో విచ్చేసిన హిందూ బంధువులందరితో కలిసి పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు మనం 396 వ జయంతి ఉత్సవాలు జరుపుకుంటుంది కేవలం పుట్టిన రోజుల కాదని, హైందవ స్వరాజ్యం కోసం ధర్మ రక్షణ ప్రతిజ్ఞ చేసిన ఒక ధీరుడి విజయోత్సవమని అన్నారు, శివాజీ మహరాజ్ మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తి ప్రదాతేనని, 350 ఏళ్ల క్రితం మన దేవాలయాలను కూల్చివేస్తుంటే, వాటిని పునర్నిర్మించి ధర్మాన్ని నిలబెట్టిన ఘనత మన శివాజీదని, నేడు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథ్ నుండి అయోధ్య రామమందిరం వరకు చేస్తున్నది అదే ధర్మ రక్షణ కార్యమని, శివాజీ మహరాజ్ గెరిల్లా యుద్ధ తంత్రంతో మెరుపుదాడులతో శత్రువుల గుండెల్లో నిద్రపోయారని, అదే స్ఫూర్తి తో నేడు మన ప్రభుత్వం అదే పద్ధతిలో సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా శత్రువులకు అదే శివాజీ మార్గంలో బుద్ధి చెబుతోందని తెలిపారు, శివాజీ మహరాజ్ అంటే భారత నౌకాదళ పితామహుడని, 2022, 23 లో మన భారత నౌకాదళ కొత్త పతాకంలో శివాజీ మహరాజ్ ముద్రను చేర్చి, బానిసత్వ చిహ్నాలను తొలగించిన ఘనత మన మోదీ గారిది, బీజేపీ ప్రభుత్వానిదే అని మనం గర్వంగా చెప్పుకోవాలని శివాజీ మహరాజ్ కేవలం ఒక ప్రాంతానికో, ఒక కులానికో పరిమితం కాదని, ఆయన హైందవ స్వరాజ్యం అంటే అది భారత స్వప్నం. విదేశీ శక్తుల ముందు తలవంచని ఆ ధైర్యం మన రక్తంలో ఉండాలన్నారు, మనమంతా ఆయన చూపిన ధర్మ మార్గంలో నడుస్తూ మన దేశాన్ని విశ్వ గురువు గా మార్చడానికి మన ప్రధాని మోదీ లా అంకితభావంతో పని చేయాలని, భారత పౌరులుగా దేశ భక్తితో , దేశం కోసం జీవించి ఒక గొప్ప సమాజాన్ని నిర్మించడం అనే శివాజీ మహరాజ్ సిద్ధాంతాలను పాటిస్తూ ఆయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, రాష్ట్రీయ స్వయంసేవక్, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు,ఏబీవీపీ కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు, పాల్గొన్నారు.

